కార్పొరేట్‌లకు మోదం...సామాన్యులకు ధరాభారం

ప్రచార భేరీ ముగింపు సభలో సీపీఐ, సీపీఎం నేతలు

విశాలాంధ్ర - విజయనగరం: బీజేపీ ప్రభుత్వానికి కార్పొరేట్లపై ఉన్న ఆసక్తి సామాన్య ప్రజానీకంపై లేదని, పెట్రోలు, గ్యాస్ ధరలను పెంచుతూ ప్రజలపై ఆర్థిక భారం మోపుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జల ఈశ్వరయ్య విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిర్వహిస్తున్న ప్రచార భేరి కార్యక్రమలో భాగంగా విజయనగరంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో ఈశ్వరయ్య మాట్లాడారు. కేంద్రంలోని మోది 9 ఏళ్ల పాలనలో ప్రజోపయోగ కార్యక్రమాలకంటే, ప్రజా వ్యతిరేక చర్యలే ఎక్కువని ఈశ్వరయ్య తెలిపారు. ఎన్నో పోరాటాలు చేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కమ్యూనిస్టులు సాధిస్తే, దాని నిధుల్లో కోత విధిస్తున్నారన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలన కూడా కేంద్రం తీరులోనే ఉందన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 2014లో గ్యాస్ 450 రూపాయలుంటే బిజెపి అధికారంలోకి వచ్చాక 1150కి పెరిగిందన్నారు. కేంద్రం చెబితే ఆస్తి పన్నులు పెంచామని బొత్స చెపుతున్నారని, చెత్త పన్ను వేయడానికి మోదీ విధానాలే కారణ మంటున్నారన్నారు. అప్పులిచ్చి కేంద్రం షరతులు విధిస్తోందని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీకి ఎంతో చరిత్ర ఉందన్నారు. ఎంతోమంది కమ్యూనిస్టులు ప్రజల కోసం జైలుకెళ్లారని చెప్పారు. ప్రజా వ్యతిరేక బిజెపిని గద్దె దించాలని పిలుపునిచ్చారు. సుదీర్ఘ కాలం మంత్రిగా ఉన్న బొత్ససత్యనారాయణ జిల్లాకు ఏంచేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రెడ్డి శంకరరావు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట: అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను ప్రధాని మోదీ దోచి పెడుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు ఆరోపించారు. మోదీని గద్దె దింపుదాం-దేశాన్ని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. ఎస్.కోట పట్టణంలోని సుబ్బ రామిరెడ్డి కళ్యాణ మంటపంలో సీపీఐ, సీపీఎం పార్టీలు సంయుక్తంగా చేపట్టిన ప్రచార భేరి ముగింపు సభకు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రాపు సూర్యనారాయణ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సభలో కామేశ్వరరావు మాట్లాడుతూ మోదీ తొమ్మిదేళ్ల పాలనలో ప్రభుత్వ

రంగ సంస్థలను గంపగుత్తుగా అమ్మేస్తున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగ యువతను మోసం చేసారని దుయ్యబట్టారు. ఇక 2019 ఎన్నికల్లో మోదీపై తిట్లదండకం ఎత్తిన చంద్రబాబు నాయుడు ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడుతుంటే ప్రధాని మోదీని పొగుడుతున్నారని, బీజేపీ చంక ఎక్కే ప్రయత్నం చేస్తున్నారని, సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పులమయం చేశారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టుకు నిధులు, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు ఇవ్వని, విశాఖ స్టీలు ప్లాంటును అమ్మకానికి పెట్టిన ప్రధాని మోదీకి, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి జగన్ ఒక్కమాట అన కుండా ..వారి కేసుల లాలూచీలో భాగంగా ఊడిగం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రాపు సూర్యనారా యణ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మద్ది కృష్ణ, నియోజకవర్గ కార్యదర్శి దేగల అప్పలరాజు, నాయకులు మోపాడ మధు, షేక్ స్వామి, సీపీఎం జిల్లా నాయకులు చల్లా జగన్, గాడి అప్పారావు, మండల కార్యదర్శి మద్దిల రమణ, ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

పార్టీ లక్ష్యమే ఊపిరి ...ప్రజా సమస్యల ఉద్యమ సారథి

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు ఐదు దశాబ్దాల పోరాటం

విశాలాంధ్ర - విజయనగరం: ప్రజా పోరాటంలో ఆయనది ఐదు దశాబ్దాల చరిత్ర. సాధారణ మోటార్ కార్మికునిగా జీవితం ప్రారంభించి, రాష్ట్ర స్థాయి నాయకునిగా ఎదిగిన ఆయన పోరాట శైలి ఎంతోమందికి మార్గదర్శకం. విజయనగరం జిల్లాలో పార్టీ పెద్దగా ఎంతోమంది పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్న ఆయనే సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంట్రోల్ కమిషన్ చైర్మన్ పి.కామేశ్వరరావు. ఎస్.కోటలో మోటార్ కార్మిక సంఘం ప్రారంభించిన ఆయన ఐదు దశాబ్దాల కిందట అంటే 1973 ఏప్రిల్ 28న కమ్యూనిస్ట్ పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. అప్పటి జిల్లా కార్యదర్శి కె గురుమూర్తి నేతృత్వంలో సభ్యత్వం తీసుకున్న ఆయన నిరంతరం పార్టీకోసం, ప్రజల కోసం పనిచేస్తూనే ఉన్నారు. 15 సంవత్సరాలపాటు జిల్లా కార్యదర్శిగా సేవలందించారు. మూడేళ్లపాటు జిల్లా సహాయ కన్వీనర్‌గా రంగారావు అనే పేరుతో అజ్ఞాతంలో ఉంటూ పార్టీకి ప్రజలకు సేవలందించారు. అదే సమయంలో రెండేళ్ల పియుసి, తరువాత బిఎను దూర విద్య ద్వారా పూర్తి చేశారు. అనేక సందర్భాలలో కార్మిక పోరాటాలతో పాటు, భూ పోరాటాల్లోనూ కామేశ్వరరావు చురుకుగా పాల్గొన్నారు. 1985లో మండల అధ్యక్ష ఎన్నికలలో పోటీ చేశారు. 2019లో ఎస్ కోట నుంచి పార్టీ అభ్యర్థిగా శాసన సభకు బరిలో నిలిచారు. పార్టీ నాయకత్వాన్ని గౌరవిస్తూ, పార్టీ పిలుపునకు స్పందిస్తూ ఎన్నో ప్రజా పోరాటాల్లో పాల్గొన్నారు. పార్టీ ఆదేశాల మేరకు 1987లో ఆర్‌టీసీలో ఉద్యోగిగా చేరి, అక్కడ కార్మిక సంఘాన్ని బలోపేతం చేశారు. తరువాత పార్టీ సూచన మేరకు ఉద్యోగాన్ని వీడి ప్రజా సమస్యలపై పోరాటం చేశారు. జిందాల్ ఉద్యమ సమయంలో జైలు శిక్షను అనుభవించడంతో పాటు, అనేక పోలీసు కేసులను ఎదుర్కొన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ ఉద్యమ నేత చంద్ర రాజేశ్వరరావును జిల్లాకు తీసుకువచ్చి ఉద్యమాలు చేశారు. దాసరి నాగభూషణరావు, ఈడ్పుగంటి నాగేశ్వరరావు వంటి దిగ్గజాల దగ్గర పనిచేసిన అనుభవంతో ఎంతోమందికి ఉద్యమ సమయాల్లో సలహాలను, సహకారాన్ని అందించారు. బొర్రా చిన్న, మొకర అప్పారావు, కెవి రాఘవులు, వి.కృష్ణంరాజు, రామచంద్రరావు, వెలగాడ పైడిచిట్టి, బుగత సూరిబాబు, ఆల్తి అప్పలనాయుడుల సాహచర్యంలో ఎన్నో పోరాటాలు సాగించారు. జిల్లాలో గుర్తింపు కలిగిన నాయకునిగా, అన్ని రాజకీయ పక్షాలవారితో, మీడియాతో స్నేహపూర్వక వాతావరణంలో మెలుగుతూ, పార్టీ లక్ష్యాల సాధన దిశగా ప్రజా పోరాటాలను సాగిస్తున్నారు.

సీతం ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రత్యేక శిబిరం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్. యూనిట్ కొండకరకం గ్రామంలో నాలుగు రోజులపాటు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. మొదటి రోజు జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్మాస్టర్ సతేశ్వరరావు, గ్రామ సర్పంచ్ రాంబాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. హైస్కూల్ పరిసర ప్రాంతాలను 50 మంది ఎన్.ఎస్.ఎస్. వలంటీర్లు శుభ్రం చేశారు. అలాగే ఉచితంగా దంత వైద్య పరీక్షలు ఘోషా ఆసుపత్రికి చెందిన డాక్టర్ వి.దివ్య దీప్తి ఆధ్వర్యంలో జరిగాయి. కార్యక్రమంలో సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి, కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం ప్రోగ్రామింగ్ ఆఫీసర్ ఎన్.సతీష్ కుమార్ అభినందించారు.

విమానాశ్రయ నిర్వాసితులకు ఇళ్ల పట్టాలు

విశాలాంధ్ర - భోగాపురం: విమానాశ్రయ నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన 28 మంది నిర్వాసితులకు నెల్లిమర్ల నియోజకవర్గ శాసనసభ్యుడు బడ్డుకొండ అప్పలనాయుడు ఇళ్ల పట్టాలను అందజేశారు. నిర్వాసిత గ్రామాలైన రెల్లిపేట నుంచి 7, బొల్లింకలపాలెం 4, మరడపాలెం 11, బైరెడ్డిపాలెం 4 ముడసర్లపేట 2 మొత్తం 28 మంది పరిహారం అందని నిర్వాసితులను గుర్తించి వారికి గురువారం భోగాపురం తహశీల్దార్ కార్యాలయంలో ఇళ్ల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా బడ్డుకొండ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్వాసిత గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించకుండా టీడీపీకి చెందిన వారికి మాత్రమే పరిహారం అందించారన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక గత 4 సంవత్సరాలుగా నిర్వాసిత గ్రామాల్లో అధికారులు సభలు నిర్వహించి క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతీ ఒక్క నిర్వాసితున్ని గుర్తించి పరిహారం అందించామని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసరావు, ఉప తహశీల్దార్ శ్రీనివాసరావు, హౌసింగ్ డైరెక్టర్ ఉప్పాడ శివారెడ్డి, గూడెపువలస సర్పంచ్ అయ్యప్ప రామకృష్ణ రెడ్డి, వైసీపీ నాయకుడు కొత్తయ్య రెడ్డి, నిర్వాసితులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో వాగ్దేవి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - కొత్తవలస: మండలంలోని తుమ్మికాపల్లి గ్రామంలో గల వాగ్దేవి జూనియర్ కళాశాలకు చెందిన ప్రథమ, ద్వితీయ ఇంటర్ విద్యార్థులు జిల్లా స్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరచి తమ సత్తా చాటినట్లు విద్యా సంస్థల డైరెక్టర్ కె.మహేష్ తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులలో 15 మంది విద్యార్థులు 920 మార్కులకు పైగా సాధించినట్లు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 82 శాతం, ప్రథమ సంవత్సరంలో 69 శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఎంపీసీలో పోలమరశెట్టి ప్రవంతి 976, డి.రమ్య 942, ఎన్.హరిప్రియ 929, ఎం.గౌరి శంకర్ 918, బై.పి.సి.లో వి.వనజ 929, ఎన్.అశ్విని 906 మార్కులు సాధించారని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన ప్రవంతిని డైరెక్టర్ కె.మహేష్, అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో పట్టణంలోనున్న శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటినట్లు డీన్ ఎ.శ్రీనివాసులు నాయుడు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న సీనియర్ ఇంటర్ విభాగంలో పి.దివ్యశ్రీ, జి.సంజన గాయత్రి 988/1000 మార్కులతో పాటు కేజే దేవి 986 మార్కులు సాధించారని వీరితోపాటు 950 మార్కుల వరకు 78 మంది, 900 వరకు 222 ఉత్తీర్ణత సాధించారని, జూనియర్ ఇంటర్ భాగంలో వైవి సాయి మూషిక 465/470, ఉషశ్రీ 465/470, ఎల్.హర్షిని 463/470, ఎస్.రోహిణి 464/470తో పాటు బైపిసి భాగంలో కె.తేజశ్రీ 431/440, ఎంఆర్ ఫిదా 431/440, ఎల్.శ్రీ సిరిక 430/440 సాధించారని ఎంపీసీ విభాగంలో 400 మార్కుల వరకు 129 మంది బైపీసీ విభాగంలో 400 మార్కుల వరకు 22 మంది విజయం సాధించి కళాశాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు. విద్యార్థులను ప్రిన్సిపల్ ఆర్.శ్రీధర్‌రావు, ఐ.జగన్మోహన్రావు, సిహెచ్ రాంబాబు, ఏవో కె.మధుసూదన్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో పేదలకు ఆర్థిక భరోసా: ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - బొబ్బిలి : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు అని సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించడం ద్వారా పేదలకు ఆర్థిక భరోసా లభించిందని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. మండలంలోని అలజంగి గ్రామం సచివాలయం-2 పరిధిలో గల వెలగవలసలో గురువారం సాయంత్రం 4వ రోజు అయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటి ఇంటికి వెళ్లి పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శంబంగి వేణుగోపాలనాయుడు, సర్పంచ్ రేజేటి భద్రమ్మ, ఉప సర్పంచ్ పొట్నూరు లక్ష్మున్ నాయుడు, ఏఎంసీ డైరెక్టర్ అల్లు మండల జెసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్, ఎంపీడీఓ అల్లు భాస్కరరావు, వైసీపీ నాయకులు, వివిధ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అమర్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: పట్టణంలో ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ ధర్మపురి రోడ్డు వద్ద ఉన్న అమర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించారు. ముందుగా పాఠశాల డైరెక్టర్ వి.ఇందుమతి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఇందుమతి మాట్లాడుతూ రానున్న కాలంలో పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేం దుకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆమిటిలో భూ సర్వే

విశాలాంధ్ర - తెర్లాం: మండలంలో గురువారం తహశీల్దార్ డి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో మండలంలోని ఆమిటి గ్రామంలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్షలో భాగంగా సర్వే ఆఫ్ ఇండియా వారి ద్వారా డ్రోన్ ద్వారా సర్వే చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ ప్రతినిధి కరణం రమేష్, ఎంపిటిసి తెర్లాం ఈశ్వరరావు, గ్రామ రెవెన్యూ అధికారి పోలినాయుడు పాల్గొన్నారు.

రామతీర్థాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నెల్లిమర్ల: రామతీర్థాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. రామతీర్థం దేవస్థానంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు గురువారం శంకుస్థాపన చేశారు. రూ.కోటి సీజీఎఫ్ నిధులతో నిర్మాణం చేపట్టనున్న యాగశాల, రిటర్నింగ్ వాల్, గ్రానైట్ ఫ్లోరింగ్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రూ.కోటి నిధులతో రామకోనేరు అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ కిషోర్ కుమార్, పాలకమండలి సభ్యులు దాట్ల సత్యనారాయణ రాజు, అర్చకులు పాల్గొన్నారు.

పాఠశాలలకు స్టీల్ గ్లాసులు వితరణ

విశాలాంధ్ర - రామభద్రపురం: రాగిజావ పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలో ఉన్న 58 ప్రభుత్వ పాఠశాలలకు 4524 స్టీల్ గ్లాసులను స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, మండల పరిషత్ అధ్యక్షులు లక్ష్మణరావు కలిసి గురువారం ఎంఈఓ కార్యాలయం వద్ద స్టీల్ గ్లాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తిరుమల ప్రసాదు, పలు పాఠశాలలకు సంబంధించిన హెడ్మాస్టర్లు, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక నిరంకుశ బీజేపీని సాగనంపుదాం: సీపీఐ, సీపీఎం

విశాలాంధ్ర - బెలగాం: ప్రజా వ్యతిరేక నిరంకుశ బీజేపీని సాగనంపాలని సీపీఐ, సీపీఎం నాయకులు పిలుపునిచ్చారు. సీపీఐ, సీపీఎం ప్రచార భేరి ముగింపు సందర్భంగా నాయకులు ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి నుండి సామాజిక భవనం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గిరిజన సామాజిక భవనంలో సీపీఐ నాయకులు కూరంగి గోపి, సీపీఎం నాయకులు గొర్లి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సభలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సుబ్బరావమ్మ మాట్లాడారు. బీజేపీ ప్రజల మధ్య మతవిద్వేషపు చిచ్చును రాజేస్తున్నదని, మరోవైపు ఆదాని, అంబానీ లాంటి అతి సంపన్నులకు దేశ సంపదను దోచి పెడుతోందని, ప్రశ్నించే ప్రతి ఒక్కరిని నిరంకుశంగా అణిచి వేస్తున్నారన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు మాట్లాడుతూ పేదలకు, సామాన్య ప్రజలకు అండగా ఉండడం పోయి, వారి మీదే మోయలేనంత భారాలు మోపుతుందని, మోడీ ప్రభుత్వం మనకు గుదిబండ అయిపోయిందని, కరెంట్ బిల్లులను ముట్టుకుంటేనే షాకులు కొడుతున్నాయని అన్నారు. మహిళలకు రక్షణ లేకపోగా దాడులు, అత్యాచారాలు పెద్దఎత్తున పెరిగాయని, దళిత, గిరిజన ప్రజలు సంక్షేమానికి సామాజిక న్యాయానికి దూరమైపోతున్నారన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లౌకిక తత్వం సామాజిక న్యాయం చేకూర్చే భారత రాజ్యాంగాన్ని బిజెపి మోసం చేస్తుందని మతోన్మాదాన్ని సృష్టిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.జీవన్న, కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, బిటి నాయుడు, సిపిఎం నాయకులు బంటు దాసు, రెడ్డి శ్రీదేవి, కె. సాంబమూర్తి, వై. మన్మధరావు మండల పట్టణ నాయకులు బి. సూరిబాబు, వెంకట్రావు బివి రమణ, రవీంద్ర, పాకల సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - బెలగాం: ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్, డీఎస్‌ఓలను ప్రతినిధి వర్గం కలిసి విజ్ఞప్తి చేసింది. ప్రధానంగా జిల్లాలో రబీ సీజన్‌లో భామిని, బలిజిపేట తదితర మండలాలలో రబీ సీజన్లో బోర్ల వద్ద ధాన్యం పంట జరిగిందని కనుక ఆయా చోట్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల వద్ద గత ఖరీఫ్ సీజన్లో సేకరించిన ధాన్యానికి రైతులకు రావలసిన బకాయిలను విడుదల చేయాలని అన్నారు. డీఎం మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రెండు లక్షల 31 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం సుమారు 50 వేల మంది రైతులు నుంచి 470 కోట్ల రూపాయలు విలువ చేసే ధాన్యాన్ని సేకరించామని కేవలం 15 లక్షల రూపాయలు మాత్రమే రైతులకు బకాయి ఉన్నామని అది రైతుల ఖాతాల్లో ఉన్న సమస్య అని తెలిపారు. ప్రధానంగా రవాణా చార్జీలు రైతులకు రావలసిన సుమారు 9 కోట్ల రూపాయలలో ఇంకా మూడు కోట్ల రూపాయలు వరకు రైతులకు రావాల్సి ఉందని అది కూడా రవాణా దూరాన్ని బట్టి లెక్క కట్టి రైతు ఖాతాలో జమ చేయడానికి సమయం తీసుకుంటున్నదని మరో నాలుగైదు రోజుల్లో రైతు ఖాతాల్లో జమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు చందక కేశవరావు, వెలమల సత్యనారాయణ, పాలవలస రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని జిల్లా మలేరియా అధికారి తనిఖీ

విశాలాంధ్ర - కురుపాం: మండలంలో గల నీల కంఠాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా మలేరియా అధికారి శ్యామ్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో మలేరియా జ్వరాలు ఎక్కువగా వస్తాయని, వచ్చిన వెంటనే సమీపంలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రక్త పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అమర సింహారెడ్డి, సూపర్వైజర్ జి.శ్రీహరిరావు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీహెచ్ స్కూల్‌ను డీఈఓ తనిఖీ

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మండలం పెద బొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఇన్‌చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి (డిఈఓ) వెంకటేశ్వ రరావు ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. రికార్డులను పరిశీలించారు. పాఠ్యపుస్తకాలను, డైరీలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షల నిర్వహణను పరిశీలించారు. కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఐ.గౌరి, ఉపాధ్యా యులు అమరావు సూర్యనారాయణ, ఈశ్వరరావు, శ్రీనివాసరావు, సీఆర్పీ దీప్తిరాణి, శంకరరావు పాల్గొన్నారు.

గ్రామ దేవత స్టిక్కర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: గ్రామదేవత "ఇప్పలపోలమ్మ తల్లి" అమ్మవారి పండగ సందర్భంగా "ఇప్పల పోలమ్మ సమైఖ్య కమిటీ" సభ్యులు చందక అనీల్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు గొర్లి వెంకటరమణ, బెలగాం జయప్రకాష్ చేతుల మీదుగా అమ్మవారి బైక్ స్టిక్కర్స్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం పట్టణ గ్రామ దేవత శ్రీ శ్రీ ఉప్పల పోలమ్మ పండుగను మే నెల 28, 29, 30 తేదీల్లో జరిపేందుకు పెద్దల కమిటీ సభ్యులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇప్పల పోలమ్మ సమైక్య కమిటీ సభ్యులు చందక శ్రీను, చందక రవి, నెయ్యిగాపుల సురేష్, సొంటెన శ్రీను, వంగల దాలినాయుడు, గునాన నరేష్, చింతాడ ముఖేష్, మండల ప్రసాద్, నెయ్యిగాపుల సంతోష్, సిరిపురపు గౌరీ, సిరిపురపు భాష, మర్రి చంద్ర, సోంటేన మురళీ, రాజాన రాంబాబు, వానపల్లి ప్రసన్న, పతివాడ దుర్గా ప్రసాద్, చింతాడ పవన్, అద్దాల సంతోష్, యెద్దు వాసు, సుంకరి ప్రసాద్, రవణ, పిన్నింటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో టాపర్స్‌కి ఐటీడీఏ పీఓ అభినందన

విశాలాంధ్ర - సీతంపేట: ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఐటీడీఏ పీఓ కల్పనాకుమారి అభినందలు తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో ఐటీడీఏ సీతంపేట పరిధిలోని గిరిజన విద్యార్థులు సత్తా చాటారు. దీనిలో భాగంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను పీఓ కల్పన కుమారి గురువారం తన ఛాంబర్‌లో అభినందించారు. ఈ సందర్భంగా సీవోఈ కళాశాల, మల్లి విద్యార్థి సవర శంకరరావు ఎంపీసీ విభాగంలో 969 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలవడంపై సంతోషం వ్యక్తం చేశారు. అదే విధంగా బాలుర గురుకుల పాఠశాల, సీతంపేట విద్యార్థి ఒకేషనల్ కోర్సు సీజీఏలో 981 మార్కులతో స్టేట్ ర్యాంక్ సాధించడం ఆనందంగా ఉందని అన్నారు. వీరితో పాటు సీతంపేట బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని ఉలక శ్రీజ బైపీసీ విభాగంలో 953 మార్కులు, బాలుర గురుకుల పాఠశాల విద్యార్థి సవర ప్రేమ్ కుమార్ ఎంపీసీ విభాగంలో 963 మార్కులు మొదటి సంవత్సరం ఇంటర్లో జన్ని కీర్తన 477 మార్కులు సాధించారు. వీరిని కూడా పీవో అభినందించారు. ఈ కార్య క్రమంలో డీడీ నగేష్, ఓఎస్డీ ఎడ్యుకేషన్ యుగంధర్, ప్రిన్సిపాల్స్ కె.విశ్వనాధం, సూర్యకుమారి, ఐఐటి సూపర్ 60 కోర్స్ డైరెక్టర్ మురళిబాబు, గురుకులం సెల్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ కళాశాలలకు దీటుగా డిగ్రీ విద్య

ప్రిన్సిపాల్ చలపతిరావు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: స్థానిక శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కార్పొరేట్ కళాశాలలకు దీటుగా విద్యను అందించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు అన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22 ఎకరాల విస్తీర్ణంలో విశాలమైన తరగతి గదుల నడుమ ఆధునిక భవనాలలో విద్యార్థులకు విద్యను అందించడం జరుగుతుందని, ఈ కళాశాలలో డిగ్రీలో బిఎ గ్రూపునకు సంబంధించి ఎకనామిక్స్, పాలిటిక్స్, సోషియాలజీ, బీకాం, బీఎస్సీ గ్రూప్‌లో మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్స్ బోటని, జువాలజీ గ్రూపులలో సీనియర్ లెక్చరర్స్‌తో విద్యాబోధన చేయటం జరుగుతుందన్నారు. జువాలజీ, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, ఫిజిక్స్, బోటనీలకు సంబంధించి ప్రత్యేక ల్యాబ్ సౌకర్యం ఉన్నట్టు తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేకమైన లైబ్రరీ, రీడింగ్ రూమ్, విశాలమైన ఆట స్థలంతోపాటు త్రాగునీటి సౌకర్యార్థం ఆర్‌ఓ వాటర్ ప్లాంట్, కాన్ఫరెన్స్ హాల్, కల్చరల్ హాల్ కూడా అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఆసక్తిగల విద్యార్థులకు ఎన్‌సీసీ విద్య కూడా అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు డిగ్రీ విద్యను అభ్యసించేందుకు ఈ కళాశాలలో డిగ్రీ విద్యలో ప్రవేశించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని, అడ్మిషన్లకు కళాశాల పనిచేయు వేళలో సంప్రదించాలన్నారు.

వీవర్స్ కాలనీలో జగనన్నే మా నమ్మకం

విశాలాంధ్ర - పాలకొండ: నగర పంచాయతీ పరిధి వివర్స్ కాలనీ సచివాలయం రెండవ వార్డ్ పరిధిలో జగనన్నే మా నమ్మకం కార్యక్రమాన్ని రెండవ వార్డ్ కౌన్సిలర్ ప్రతినిధి ఆకుల కుమార్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ పాల్గొన్నారు. ప్రతి ఇంటి వద్ద సీఎం జగన్మోహన్ రెడ్డి స్టిక్కర్ అంటిస్తూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అభివృద్ధి ఫలాలు ఏ విధంగా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పల్ల ప్రతాపరావు, కోరాడ బాబు, కోరాడ ప్రసాద్, బోను మహంతి సోమశేఖర్, కడగల వెంకటరమణ, కోడెం విజయ్ కుమార్, మరియదాస్, ముద్దాడ చక్రవర్తి, కిల్లారి మోహన్రావు, బాసూరు కాంతారావు, దుప్పాడ పాపి నాయుడు, కొంచాడా అరుణ్ కుమార్, కోరికన గంగు నాయుడు, తూముల లక్ష్మణరావు, పల్ల భాను బాబు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు ప్రిన్సిపల్ అభినందన

విశాలాంధ్ర - సీతానగరం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీలో 908 మార్కులతో సిహెచ్ దివ్య, బైపిసిలో 881మార్కులతో ఆర్.సరోజినిదేవి, వొకేషనల్ కోర్సు (ఎంపి హెచ్ డబ్ల్యు మహిళ)లో 871మార్కులతో ఎస్.శాంత కుమారి ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ బొబ్బిలి రేణుక తెలిపారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో 362 మార్కులతో టి.ధనలక్ష్మి, బైపిసిలో 351 మార్కులతో ఏ.స్వాతి, వొకేషనల్ కోర్సులో (ఎంపిహెచ్ డబ్ల్యు మహిళ) 428 మార్కులతో బి.మానస ప్రతిభ కనబరిచినట్లు ఆమె తెలిపారు. గత ఏడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించినట్లు ఆమె అన్నారు.

జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి: డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర - కొమరాడ / పార్వతీపురం: ఫ్యామిలీ డాక్టరు వైద్య సేవలలో భాగంగా జ్వర బాధితులను గుర్తించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. బగాది జగన్నాధరావు ఆదేశించారు. కొమరాడ మండలం కూనేరు, రాంభద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నయ సచివాలయం పరిధిలో గల జాకూరు, గుడ్డం, నయ గ్రామాలను గురువారం సందర్శించారు. నయ గ్రామానికి రహదారి సరిగ్గా లేకపోవడం వలన జాకూరు నుండి గుడ్డం గ్రామానికి కాలినడకన వెళ్ళారు. నయ గ్రామానికి ద్విచక్ర వాహనం మీద చేరుకున్నారు. ప్రజలతో మమేకమై మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి సమీక్షించారు. చిన్న పిల్లల టీకా కార్యక్రమం సక్రమంగా జరుతున్నదీ, లేనిది ప్రతీ ఇంటి దగ్గరకు వెళ్లి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మాతృ మరణాలు, శిశు మరణాలు ఎప్పుడైనా జరిగాయా అని ఆరా తీశారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్యక్రమంను సందర్శించి పిల్లలందరికీ అందుతున్న పోషక ఆహారాన్ని పరిశీలించారు. కుటుంబ నియంత్రణ దిశగా అడుగులు వేయాలని డీఎంహెచ్ఓ సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ప్రాజెక్టు అధికారి డా.ధవళ భాస్కర రావు, ఎపిడిమాలజిస్ట్ డా.ఎం.నవీన్ కుమార్ పాల్గొన్నారు.

స్టోన్ ప్లాంటేషన్ పూర్తి చేయాలి

విశాలాంధ్ర - పార్వతీపురం: మొదటి విడత రీసర్వే పూర్తయిన గ్రామాలలో 65శాతం స్టోన్ ప్లాంటేషను పూర్తయినట్లు, పనుల పురోగతిపై రోజువారీ సమీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. గురువారం సి.సి.ఎల్.ఎ చీఫ్ కమీషనరు జి.సాయి ప్రసాద్, సర్వేశాఖ కమీషనరు సిద్దార్థజైన్ జిల్లా కలెక్టర్లు, జాయింటు కలెక్టర్లతో రీసర్వేపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి.సి.ఎల్.ఎ చీఫ్ కమీషనరు జి.సాయిప్రసాద్ మాట్లాడుతూ రీసర్వేలో పూర్తయిన గ్రామాలలో భూహక్కు పత్రాలలో తప్పులు, ఫోటో మిస్సింగ్ ఉంటే వాటి వివరాలు పంపించాలన్నారు. సర్వే పూర్తయిన భూములకు సంబంధించిన మ్యాపులను ప్రింటింగు కొరకు సర్వే శాఖకు పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జాయింటు కలెక్టరు సి.విష్ణుచరణ్, జిల్లారెవిన్యూ అధికారి జె.వెంకటరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బిజుభూషణ్ శరన్ సింగ్‌ను అరెస్ట్ చేయాలి



విశాలాంధ్ర - బెలగాం : మహిళలను వేధించిన బిజెపి ఎంపి బిజుభూషణ్ శరన్ సింగ్‌ను అరెస్ట్ చేయాలని పార్వతీపురం బెలగాం చర్చి సెంటర్లో గురువారం రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బారావమ్మ మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద క్రీడాకారులు రేజర్ల మహిళలను వేధించిన బిజెపి ఎంపీ బిజుభూషణ్ శరన్ సింగ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని మహిళలకు రక్షణ కల్పించాల్సిన ప్రజాప్రతినిధులే మహిళలను వేధించడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీదేవి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు, సిఐటియు కోశాధికారి గొర్లి వెంకటరమణ, కొల్లి సాంబమూర్తి, రైతు సంఘం నాయకులు బంటు దాసు, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల రాజశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గరుగుబిల్లి సూరయ్య, ప్రకాశం, బంకూరు సూరిబాబు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని జోగమ్మపేట ప్రతిభా కళాశాలలో పనిచేస్తున్న జంతుశాస్త్ర జూనియర్ అధ్యాపకులు బొమ్మి సురేష్, సాంఘీక శాస్త్రం ఉపాధ్యాయుడు పొట్నూరు రమణలకు 1998 డీఎస్సీ ఉద్యోగాలు రావడంతో వారిని ప్రతిభా కళాశాల, పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోల వెంకట నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ గణపతి నాయుడు, ఇంగ్లీష్ సీనియర్ లెక్చరర్ ఈదుబిల్లి లక్ష్మునాయుడు తదితరులు పాల్గొన్నారు.

29న వాహనాల వేలం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: ఈనెల 29వ తేదీన ప్రొహిబిషన్, ఎక్సైజ్ నేరములలో పట్టుబడిన ఒక టాటా ఇండిగో కారు, మూడు ఆటోలు,59 ద్విచక్ర వాహనములకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.ఉపేంద్ర తెలిపారు. వేలం పాటలో పాల్గొనేవారు డిపార్టుమెంటు వారు నిర్ణయించిన దరావతు రూ. 2000/- ముందుగా చెల్లించి టోకెన్ తీసుకొని 29వ తేదీ ఉదయం 11 గంటలకు పార్వతీపురం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ ఆవరణలో జరుగు వేలం పాటకు హాజరు కావలని కోరారు.

రక్తదాన శిబిర గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ప్రముఖ సంఘ సేవకులు, భారత మాజీ వాయు సైనికులు, బొడ్డేపల్లి రామకృష్ణారావు మాస్టారు జాతీయ రికార్డ్ స్థాయిలో 175వ సారి అన్ని దానాల్లో కన్నా గొప్ప దానమైన రక్తదానాన్ని మే 1వ తేదీన చేసి భారతీయ యువతకు ఆదర్శంగా నిలవబోతున్నారు. ఈ సందర్భంగా మే 1వ తేదీన విజయనగరం ఆర్.టి.సి. కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న రెవిన్యూ హెూమ్‌లో జరగబోవు మెగా రక్తదాన శిబిరం గోడ పత్రికను గురువారం స్థానిక అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న నడక మైదానంలో రక్తదాత బొడ్డేపల్లి రామకృష్ణారావు మాస్టారు,మాతృ భూమి సేవా సంఘం కార్యదర్శి ఐ.గోపాలరావు, సంఘ సేవకులు నాగేశ్వరరావు, వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు చెల్లూరి శ్రీనివాస రావు(సి. హెచ్.రమణ)క్లబ్ పెద్దలు డాక్టర్ ఎ.ఎస్.ప్రకాశరావు మాస్టారు, ఎ.తిరుపతిరావు, క్లబ్ సభ్యుల సమక్షంలో విడుదల చేశారు. మే ఒకటవ తేదీన జరిగే రక్తదాన శిబిరానికి బొడ్డేపల్లి రామకృష్ణారావు మాస్టారు క్లబ్ సభ్యులకు ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షుడు వై. నలమరాజు, సభ్యులు తాడ్డి ఆదినారాయణ, వల్లూరి శ్రీనివాసరావు, ఆర్.సి.హెచ్. అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు సామజిక తనిఖీ ప్రజావేదిక

విశాలాంధ్ర - దత్తిరాజేరు : ఎంజిఎన్ఆర్ఇజిఎస్ అధికారి సత్యవతి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలో గల 35 గ్రామాల పంచాయతీలయందు చేపట్టిన సామాజిక తనిఖీల్లో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

పాఠశాలను డీఐఓ పరిశీలన

విశాలాంధ్ర - బెలగాం: పార్వతీపురం మండలం రావికోన గ్రామంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను గురువారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టీ. జగన్మోహనరావు సందర్శించారు. ఈ మేరకు ఆయన ప్రధానోపాధ్యా యులు, వార్డెన్, వైద్య సిబ్బందితో సమీక్షించి గతంలో విద్యార్థులకు ఎటువంటి అనారోగ్య లక్షణాలు ప్రబలాయి, సంబంధిత ఆరోగ్య వివరాలు, రికార్డులు, హెమోగ్లోబిన్ రక్త పరీక్షల రికార్డులను పరిశీలించారు. రక్తహీనతను గుర్తించిన విద్యార్థులకు ఎటువంటి చర్యలు చేపట్టారనే అంశాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడి ఆరోగ్య పరిశీలన చేశారు. అనారోగ్య లక్షణాలు గుర్తించిన విద్యార్థులకు వైద్య సిబ్బందిచే పరీక్షలు చేయించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె. సింగన్నదొర, సూపర్ వైజర్ జయగౌడ్, హాస్టల్ వార్డెన్ సింహాచలంనాయుడు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర - భోగాపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మే 3న జరిపే భోగాపురం పర్యటన సందర్భంగా అధికారులంతా తమకు అప్పగించిన బాధ్యతలను సమన్వయంతో నిర్వర్తించి ఈ కార్యక్రమానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ ఆదేశించారు. వేసవి కారణంగా ఎండలు తీవ్రంగా వున్నందున కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎక్కడా కొరత రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. వాహనాల పార్కింగ్ ప్రదేశాల వద్ద సభా ప్రాంగణానికి సమీపంలో ఎక్కువ సంఖ్యలో తాగునీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా అధికారులతో కలసి కలెక్టర్ గురువారం భోగాపురం మండలంలో సి.ఎం. కార్యక్రమం జరిగే ఏ.రావివలస ప్రాంతంలో పర్యటించి సభావేదిక, జి.ఎం.ఆర్.ఎక్స్ పీరియెన్స్ సెంటర్, హెలిపాడ్‌ల వద్ద శంకుస్థాపన, శిలాఫలకాల వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యంగా బహిరంగసభకు వచ్చే ప్రజలకు వాహనాల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. జాతీయ రహదారికి ఇరువైపులా రెండు చోట్ల పార్కింగ్ ప్రదేశాలను జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తో కలసి పరిశీలించారు. ఈ పర్యటనలో ఆర్.డి.ఓ. ఎం.వి.సూర్యకళ, చీపురుపల్లి ఆర్.డి.ఓ. అప్పారావు, ఎస్.డి.సి.లు సూర్యనారాయణ, వెంకటేశ్వరరావు, పద్మలత, బి.సుదర్శన దొర, జిల్లా అధికారులు డి.ఆర్.డి.ఎ. పి.డి. కళ్యాణ చక్రవర్తి, మెప్మా పి.డి సుధాకర్, గ్రామీణ నీటిసరఫరా ఎస్.ఇ. ఉమాశంకర్, విజయనగరం మునిసిపల్ కమిషనర్ శ్రీరాములు నాయుడు, రోడ్లు భవనాల శాఖ ఎస్.ఇ. విజయశ్రీ, ఇ.ఇ. రమణ, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. రవికుమార్, తహశీల్దార్ శ్రీనివాసరావు, జి.ఎం.ఆర్. సంస్థ ప్రతినిధులు రామ్మోహన్, ఈశ్వర్ పాల్గొన్నారు.

పార్టీ పెద్దలు ఆదేశిస్తేనే నియోజకవర్గంలో పర్యటిస్తున్నా..

టీడీపీ యువనేత గొంప కృష్ణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట: టీడీపీ అధ్య క్షుడు, పెద్దలు ఆదేశిస్తేనే నియోజక వర్గంలో పర్యటిస్తున్నానని నియోజకవర్గ యువనేత గొంప కృష్ణ అన్నారు. ఎస్.కోట పట్టణంలోని శ్రీనివాస కాలనీలో తను 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం చేయనీయకుండా మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అనుచర టీడీపీ నాయకులు తనతో చిరు వివాదానికి దిగటంపై గొంప కృష్ణ గురువారం వివరణ ఇచ్చారు. ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇంచార్జ్ కోళ్ల లలితకుమారితో కలిసి గ్రామాల్లో చేపడితే చక్కటి స్పందన వస్తుందని పార్టీ పెద్దలు ఆదేశించారన్నారు. పెద్దల ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, ఆమె భర్త కోళ్ల రాంప్రసాద్‌కి ఫోన్ చేస్తే స్పందించలేదన్నారు. ఈ విషయమై కాల్ రికార్డులను బయట పెట్టమన్నా చూపిస్తానని తెలిపారు. ఇదే విషయాన్ని పెద్దల దృష్టికి తీసుకెళ్లి వారి సూచనల మేరకు నియోజకవర్గ పరిధి ఐదు మండలాల్లోని గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకి ఓటెయ్యండి, మళ్లీ రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా చంద్రబాబుని చేయాల్సిన ఆవశ్యకతను వివరించినట్లు తెలిపారు. ఇక మేము చేస్తున్న గ్రామ పర్యటనల వీడియోలను కూడా అధిష్టానంకి పంపుతున్నామన్నారు. తను వచ్చాక గతంలో కంటే నియోజకవర్గంలో టీడీపీ బలపడిందని, పార్టీ యువతలో, మహిళల్లో ఉత్సాహం నింపామన్నారు. ఇందుకు సంబంధించి గత ఆరు నెలలకు ముందు పార్టీ పరిస్థితి, తాను వచ్చాక పార్టీకి పెరిగిన మైలేజ్ పై తగిన ఆధారాలు కూడా ఇస్తామని తెలిపారు. ఇక ఎస్.కోట పట్టణంలో జరిగిన వాగ్వాద విషయమై రకరకాల రెచ్చగొట్టే మేసేజ్‌లు పెడుతూ రాద్ధాంతం చేయటాన్ని తప్పుబట్టారు. టికెట్ విషయం అధిష్టానం చూసుకుంటుందని, పార్టీ ఎవరికి టికెట్ ఇస్తే వారి గెలుపునకు అవిశ్రాంతంగా పని చేస్తామని, అధిష్టానం ఏ బాధ్యతలు అప్పగించినా చేపడతామని గొంప కృష్ణ వివరణ ఇచ్చారు.

గడప-గడపకూ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: నగరంలోని 28వ డివిజన్ రాజీవ్ నగర్ ప్రాంతంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొన్నారు. ప్రజలు స్థానికులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాల తీరు పట్ల అడిగి తెలుసుకున్నారు. పింఛన్, ఆసరా, అమ్మ ఒడి, వసతి దీవెన, విద్యా దీవెన వంటివి సకాలంలో అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వెళుతుంటే ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. ప్రతి ఇంటికి ఏదో రూపంలో ప్రభుత్వ పథకం అందడంతో వారి ఆనందంలో అవధులు లేకుండా ఉన్నాయన్నారు. అవినీతి, లంచగొండితనం లేకుండా నేరుగా వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలు సకాలంలో అందే విధంగా చేస్తూ ఆదర్శ పాలనకు జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జాకిర్ హుస్సేన్, సహాయ కమిషనర్ ప్రసాదరావు, జోనల్ ఇన్చార్జి రెడ్డి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో నెల్లిమర్ల నియోజకవర్గం టీడీపీదే: కర్రోతు

విశాలాంధ్ర - భోగాపురం : రానున్న ఎన్నికలో నెల్లిమర్ల నియోజక వర్గం నుండి 30 వేలు మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుస్తానని నియోజక వర్గ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు అన్నారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న మండల పార్టీ అధ్యక్షులకు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్‌లకు, గ్రామ పార్టీ అధ్యక్షులకు, బూత్ ఇంచార్జ్‌లకు గురువారం భోగాపురం మండల పార్టీ కార్యాలయంలో ఆర్టిఎస్, టెలిగ్రామ్, బాట్, టిడిపి యాప్, ఓటర్ వెరిఫికేషన్, హౌస్ మ్యాపింగ్‌పై ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. పార్టీ కోసం ఇష్టంగా కష్టపడి పనిచేసినప్పుడే విజయం సాధిస్తామన్నారు. భోగాపురం బట్టి కాలువ సగం పనులకు టీడీపీ హయంలో నిధులు తెచ్చామని, తరవాత వచ్చిన వైసిపి ప్రభుత్వం మిగతా కాలువ పనులు చేయలేక పోయిందని అన్నారు. ఆరోజు విమానాశ్రయానికి సేకరించిన భూములను తిరిగి రైతులకు ఇస్తామన్న నాటి ప్రతిపక్ష నేత నేటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఈరోజు విమానాశ్రయంకు వస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి అని చెబుతున్నారంటే ఇది కేవలం ప్రజలను మభ్యపెట్టడానికి తప్ప మరొకటి కాదని అన్నారు. నిజంగా అభివృద్ధి చేయాలనుకుంటే నాడు శంకుస్థాపన చేసిన దాన్ని నిర్మించి చూపించాలి తప్ప మరలా శంకుస్థాపన చేయడం ఎంతవరకు సబబని అన్నారు.

ఈ కార్యక్రమంలో భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారా యణ, పూసపాటిరేగ మాజీ జెడ్పీటీసీ అకీరి ప్రసాద్‌రావు, డెంకాడ మండల పార్టీ అధ్యక్షులు పల్లె భాస్కరరావు, ఇంటిగ్రేటెడ్ ట్రైనర్ విమలా రాణి, క్లస్టర్ ఇంఛార్జిలు దాంగ భూలోక, సామంతుల సొంబాబు, పిడుగు తోటరావు, దాసరి అప్పలస్వామి, రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి సింహాచలం, యూనిట్ ఇంఛార్జి ఇజ్జిరోతు ఈశ్వరరావు పాల్గొన్నారు.

వైసీపీకి ప్రజల మద్దతు అభినందనీయం: ఎమ్మెల్యే జోగారావు



విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న అవినీతి లేని పాలనకు ప్రజల మద్దతు అందిస్తున్న తీరు అభినందనీయమని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. గురువారం పట్టణంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన 45 నెలల పరిపాలన కాలంపై ప్రజల యొక్క అభిప్రాయాన్ని సేకరించి మెగా పీపుల్ సర్వే కార్యక్రమంలో కోటి 65 లక్షల కుటుంబాలకు గాను కోటి పైచిలుకు కుటుంబాలు పాల్గొన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, పాలవలస మురళీకృష్ణ, బొమ్మి రమేష్ కొండపల్లి బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు అలజంగి రవికుమార్, మామిడి బాబ్జి, బలగ నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు వి.సాయిరాం, సిద్ధ జగన్నాధరావు, టి.సూర్యనారా యణ, ఎంపీపీ ప్రతినిధులు బలగ శ్రీరాములు నాయుడు, గుడివాడ జగన్, మజ్జి శేఖర్, ఏఎంసి వైస్ చైర్మన్ వానపల్లి శంకర్రావు పాల్గొన్నారు.

జెడ్పీ పరిధిలో నలుగురికి కారుణ్య నియామకాలు

విశాలాంధ్ర - విజయనగరం: జిల్లా పరిషత్ పరిధిలోని వివిధ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన నలుగురు ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు చేస్తూ జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు గురువారం వారికి నియామకపు ఉత్తర్వులు అందజేశారు. విజయనగరం జిల్లాకు సంబంధించి తాడ్డి ఉషను ఎస్.కోట మండలం ధర్మవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలోను, గొడబ అఖిల్‌ను జామి మండల పరిషత్ కార్యాలయంలో సహాయకులుగా నియమించారు. పార్వతీపురం మన్యం జిల్లాకు సంబంధించి చోడిపల్లి సంజయ కుమార్‌ను జియ్యమ్మవలస మండల పరిషత్ కార్యాలయంలో, మామిడి సత్యనారాయణను కురుపాం మండల పరిషత్ కార్యాలయంలో సహాయకులుగా నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ సి.ఇ.ఓ. డా.అశోక్ కుమార్, డిప్యూటీ సి.ఇ.ఓ. రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీజేఏసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా తిమోతిరాజు

విశాలాంధ్ర - మెంటాడ: క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా గంపరాయి తిమోతిరాజు ఎన్నికయ్యారు. గత సోమవారం రాయలసీమ నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలో గల హెూసన్నా పెంతుకోస్తు మందిర ప్రాంగ ణంలో ఏర్పాటు చేయబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అన్ని జిల్లాల దైవజనుల మహాసభలో కమిటీ మార్పులు చేర్పులు జరిగాయి. జాతీయ అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ చేగోడీ జాషువా దానియల్ చేతుల మీదగా నియమక పత్రాన్ని అందుకున్నట్లు ఆయన తెలిపారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని వల్లంపూడి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చలి వేంద్రం ఏర్పాటు చేశారు. ఎండలు ఎక్కువగా ఉన్న కార ణంగా స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదిదారులు, వాహన చోదకులు, గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు వల్లంపూడి ఎస్సై కే.రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీ సింగుబాబు మృతి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: విజయనగరం క్షత్రియ పరిషత్ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ దంతులూరి సింగుబాబు గురువారం ఉదయం మృతి చెందారు. గత కొంత కాలంగా త్రోట్ క్యాన్సర్‌తో ఎన్ఆర్ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆరోగ్యం విషమించి గురువారం ఉదయం మృతి చెందారు. సింగుబాబు పార్థివ్ దేహానికి నెల్లిమర్ల మండలం కొండవెలగాడలో మధ్యాహ్నం 2 గంటలకు అంత్యక్రియలు నిర్వహించారు. సింగుబాబు పార్థివ దేహాన్ని ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు, జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, టిడిపి నాయకులు సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

సచివాలయ సిబ్బందికి యూనిఫాం తప్పనిసరి

విశాలాంధ్ర - సీతానగరం: సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా యూనిఫాం వేసుకోవాలని, సమయపాలన పాటించాలని ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్, ఈఓపీఆర్డీ కుమార్ వర్మలు తెలిపారు. గురువారం సాయంత్రం మండల కేంద్రంలోని పెదబోగిలి-1, పెదబోగిలి-2 సచివాలయాలను ఆకస్మిక సందర్శన చేశారు. సచివాలయాల పరిదిలో మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈఓ వెంకటరావు, సెక్రటరీ సుధారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

బోరుబావి ప్రారంభం

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని అరిగిపాలెం గ్రామంలో గల గుడిసె వారి కల్లాలలో గత కొన్ని రోజుల క్రితం పంచాయతీ నిధులతో ఏర్పాటు చేసిన బోరుబావిని గ్రామ వైసీపీ నేత సచివాలయ కన్వీనర్ దుల్ల సన్యాసిరావు చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో బోర్ మెకానిక్ సన్యాసిరావు, రైతులు గండి పడాల వెంకటరమణ, గోకాడ రమణ, గుడిసె జోగారావు తదితరులు ఉన్నారు.

సుప్రీం ఇచ్చిన తీర్పు అమలు చేయాలి

విశాలాంధ్ర - శృంగవరపుకోట: సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరుతూ ఐసీడీఎస్ సీడీపీఓ ఎం.ఉమకి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ నేతలు సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్‌కి గ్రాట్యుటి అమలు చేయాలని సుప్రీంకోర్టు ఏప్రిల్ 2022న ఇచ్చిన తీర్పును అమలు చేయాలని, కర్ణాటక రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం తీర్పును అమలు చేస్తోంది కాబట్టి, వారి మాదిరిగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అంగన్వాడీ వర్కర్లకు గ్రాట్యుటి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్టు లీడర్ డి.శ్యా మల, ఏ.భారతి, డి.జయలక్ష్మి, ఎం.ధనలక్ష్మి ఏ.ఈశ్వరమ్మ, ఎం.గౌరీ, ఎం.కోటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను ఎంపీడీఓ పరిశీలన

విశాలాంధ్ర - తెర్లాం: తెర్లాం గ్రామ పంచాయతీ జకరాయి చెరువులో జరుగుతున్న ఉపాధి పనులను గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా వేతనదారులతో మాట్లాడుతూ వేసవితాపం ఎక్కువ వున్నందున వేతనదారులు అందరూ జాగ్రత్తలు పాటించాలని అన్నారు. నిర్దేశించిన కొలతలను అందరూ సమన్వయం చేసుకొని పని పూర్తిచేయాలని అన్నారు.

ఘనంగా భగీరథ మహర్షి జయంతి



విశాలాంధ్ర - పార్వతీపురం: భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను గురువారం వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారి ఎస్.కృష్ణ భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగీరథుడు దీక్షకు, సహనానికి ప్రతిరూపమని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఎస్.సాంబయ్య, సూపరింటెండెంట్ పి.సన్యాశిరావు, హాస్టరు వెల్ఫేర్ అధికారులు పి.చిన్నారావు, ఎస్.నాగేశ్వరరావు, ఎన్.శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వాహన త్రైమాసిక, లైఫ్ టాక్స్‌లు చెల్లించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: వాహనాల త్రైమాసిక, లైఫ్ టాక్స్‌లను ఏప్రిల్ 30 నాటికి చెల్లించాలని జిల్లా రవాణా అధికారి సి.మల్లిఖార్జున రెడ్డి అన్నారు. ఏప్రిల్ 30 నాటికి చెల్లించని వారిపై అపరాధ రుసుములు విధించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మే 1వ తేదీ నుండి విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు వాహనదార్ల వద్ద విధిగా ఉండాలని ఆయన స్పష్టం చేసారు. జిల్లాలో వాహనాల ఆధారంగా 2023 - 24 సంవత్సరంలో ప్రభుత్వం రూ.55.27 కోట్లు లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని ఆయన చెప్పారు.

సీఎంను కలిసిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - శృంగవరపుకోట: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తాడేపల్లిలో క్యాంపు కార్యాలయంలో గురువారం సాయంత్రం కలిసారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎమ్మెల్యే కడుబండితో ఇది ఎన్నికల సంవత్సరం కావున గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని, 'మా నమ్మకం నువ్వే జగన్' జగనన్నే మా భవిష్యత్ లాంటి ప్రచార కార్యక్రమాలని అనుసంధానం చేసుకొని ప్రజలకు మరింత చేరువ అవ్వాలని సూచించారు. గడప గడపకు మన ప్రభుత్వంలో అత్యవసర పనులకు ప్రతి సచివాలయానికి కేటాయించిన రూ.20లక్షల పనుల బిల్లులు విడుదల చేసామని, వాటితో పాటు నియోజకవర్గంలో అత్యవసర అభివృద్ధి పనుల విషయమై నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయానికి ఆదేశించారు. ఎన్ఆర్జీఎస్ ప్రయార్టీ, నాన్ ప్రయార్టీ బిల్లులు సుమారు రూ.15 కోట్లు విడుదల చేయమని ఎమ్మెల్యే ముఖ్యమంత్రిని కోరారు. పార్టీ కార్యక్రమాలను చక్కగా నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభినందించారు.

వైసీపీ అవినీతిపై బీజేపీ పోరాటం

విశాలాంధ్ర - వంగర: ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన చేస్తున్న వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి కుంభకోణాలపై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని విజయనగరం జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ఉత్తరావిల్లి మోహన రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఉదయాన చిన్నం నాయుదులు తెలిపారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా అవినీతి జరుగుతుందని వారు విమర్శించారు. ప్రజాపోరు సభల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అవినీతిని ప్రజలకు వివరించామన్నారు. వైసీపీ, వైఫల్యాలు, అవినీతిని ఎండగడుతూ కార్యాచరణ సిద్ధం చేశామని అన్నారు.

29న వాహనాల వేలం

విశాలాంధ్ర - బొబ్బిలి : ఈనెల 29వ తేదీ శనివారం స్థానిక స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ నందు వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను వేలం వేయుటకు ఉన్నతధికారులు ఆదేశాలు జారీ చేసారని స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో సీఐ తెలిపారు. విజయనగరం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ శైలజా రాణి ఆధ్వర్యంలో ఈ వేలం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

నాదెండ్ల పర్యటన విజయవంతం చేయండి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఈనెల 29వ తేదీన జిల్లాలో పర్యటించనున్నారని జనసేన నాయకులు తెలియజేశారు. గురువారం స్థానిక జి.ఎస్.ఆర్. హెటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు గురాన అయ్యలు, లోకం ప్రసాద్, గిరడ అప్పలస్వామి, ఆదాడ మోహనరావు, బాబూ పాలూరి, మర్రాపు సురేష్, తుమ్మగంటి సూరినాయుడు, విసినిగిరి శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ ఈనెల 29వ తేదీన చీపురుపల్లి నియోజకవర్గంలో నాదెండ్ల మనోహర్ పర్యటించి వైకాపా నాయకుల దాడిలో గాయపడిన జన సైనికులను పరామర్శిస్తారని తెలియజేశారు. అనంతరం విజయనగరం పట్టణంలో జి.ఎస్.ఆర్.హెటల్‌లో ఏర్పాటు చేయనున్న సమావేశంలో శ్రీకాకుళం జిల్లాలోని కొత్తగా నియమించబడిన మండల పార్టీ అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేస్తారన్నారు. పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయంగా ప్రతీ ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనసేన నేతలు మిడతాన రవికుమార్, త్యాడ రామకృష్ణ (బాలు) తదితరులు పాల్గొన్నారు.

"ద్రోహి" చిత్ర పోస్టర్ ఆవిష్కరించిన కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: సమాజాన్ని మేల్కొల్పే చిత్రాలు మరిన్ని రావాలని ఏపీ శాసనసభ ఉపసభాపతి, నియోజకవర్గ శాసనసభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. పూర్తిగా విజయనగరానికి చెందిన కళాకారులతో యువ దర్శకుడు అఖిల్ బలరాం దర్శకత్వం వహించిన "ద్రోహి" చిత్ర పోస్టర్‌ను తన నివాసం వద్ద ఆయన గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందానికి అభినందనలు తెలియజేశారు. 30 సంవత్సరాల క్రితం విజయనగరంలో జరిగిన యదార్థ సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని తీసినట్లు దర్శకుడు అఖిల్ తెలిపారు. మణి క్రియేషన్స్ యూట్యూబ్ ఛానల్‌లో త్వరలో విడుదల చేయనున్నామని చెప్పారు. కార్యక్రమంలో కథానాయిక సుష్మ కృష్ణారావు, సంగీత దర్శకుడు శ్రీకాంత్ శర్మ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

సెల్ఫీ ఛాలెంజ్ కాదు.. సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర - బొబ్బిలి: విజయనగరం జిల్లా బొబ్బిలిలో గత కొద్ది రోజులుగా అధికార వైసీపీ, ప్రధాన ప్రతిపక్షం టీడీపీ పార్టీల మధ్య సెల్ఫీ ఛాలెంజ్ అని సామాజిక ప్రసార మాధ్యమాల్లో తెగ హడావిడి చేస్తున్నారని దీనివల్ల ప్రజలకు ఏ ప్రయోజనం ఉండదని లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకుల దామోదరరావు అన్నారు. బొబ్బిలి నియోజక వర్గం గత పందొమ్మిది సంవత్సరాలుగా మౌళిక వసతులు కల్పించడంలో గాని అభివృద్ధిలో గాని చాలా వెనుకబడి ఉందని అందుకు కారణం ఇప్పుడు ఉన్న అధికార ప్రతిపక్ష పార్టీల వైఫల్యమేనన్నారు. బొబ్బిలి-బలిజిపేట రహదారి విస్తరణ, ప్రభుత్వ ఆసుపత్రి, పరిశ్రమలు ఎటువంటి అభివృద్ధి లేదన్నారు. సెల్ఫీ ఛాలెంజ్ వలన ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. ప్రజలు గమనించి తాత్కాలిక ప్రలోభాలకు లొంగకుండా ఒక మంచి నాయకుడిని వచ్చే ఎన్నికలో ఎన్నుకోవాలని కోరారు.

గర్భిణీలకు సకాలంలో ఆహారాన్ని అందించాలి

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు, చిన్నారులకు రోజువారీ అందజేసే ఆహారం సక్రమంగా అందజేయాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి (బలిజిపేట, సీతానగరం) సిహెచ్ అరుణకుమారి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని సీతానగరం, గుచ్చిమి, నిడగల్లు సెక్టార్లు పరిధి చినబోగిలి, జోగమ్మపేట, బూర్జ అంగన్వాడి కేంద్రాల వద్ద జరిగిన నెలవారీ సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధానాలు, అదేశాలు, సూచనలు, సలహాలను పాటిస్తూ కేంద్రాలను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా సెక్టార్ల పర్యవేక్షకులు అరుణకుమారి, సుబ్బలక్ష్మి, అరుణకుమారి పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో లావణ్యకు 974 మార్కులు

విశాలాంధ్ర - సీతానగరం: సీతానగరం మండల విద్యాశాఖాధికారి జి.సూరి దేముడు, ద్వారపురెడ్డి త్రినాథరావు కుమార్తె ద్వారపురెడ్డి లావణ్య ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ గ్రూపులో 974 మార్కులు సాధించారు. ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న లావణ్య మంచి మార్కులు సాధించడం పట్ల పలువురు ఉపాధ్యాయులు, సిఆర్పిలు, సిబ్బంది అభినందించారు. లావణ్య పదోతరగతి వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివింది.

వేసవి దాహార్తిని తీర్చుకున్న ఏనుగు

విశాలాంధ్ర - పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లాలో కంటికి కునుకు లేకుండా అన్ని విధాలుగా నష్ట పరుస్తున్న ఏనుగుల గుంపులో ఒక పెద్ద ఏనుగు గురువారం కొమరాడ మండలంలోని వన్నాం గ్రామంలో మిట్ట మధ్యాహ్నం వేల ఎండకు తట్టుకోలేక దాహార్తిని తీర్చుకునేందుకు గ్రామంలో గుడిముందుగల హ్యాండ్ బోర్ వద్ద చాలాసేపు తొండంతో హ్యాండ్ బోరు కొట్టుకొని నీటిని త్రాగడం అందరూ ఎంతో సేపు చూసారు. ప్రసార మాధ్యమాల్లో దీన్ని గ్రామస్తులు పెట్టడం గమనార్హం. ఈ ఏనుగువల్ల జరిగే నష్టం అంతా ఇంతా కాదని, దీన్ని చూస్తే కంటిముందు జరిగిన నష్టం, జరగబోయే నష్టం వారందరికీ తెలిసిన మండుటెండలో వేసవిదాహార్తిని తీర్చేందుకు ఈఏనుగు నీటిని తోడుకొని త్రాగే విధానం చూసి చలించారు.

జోడుబందలో భూ సర్వే స్టోన్ ప్లాంటేషన్

విశాలాంధ్ర -రేగిడి : రేగిడి మండలం జోడుబందల గ్రామంలో భూ సర్వేలో భాగంగా స్టోన్ ప్లాంటేషన్ తాసిల్దార్ టి.కళ్యాణ చక్రవర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..గ్రామంలో భూ సర్వే జరుగుతుందన్నారు. శత శాతం భూ సర్వే నిర్వహించి ఖచ్చితమైన భూ విస్తరణ కల్పించి పట్టాలు అందజేస్తామన్నారు. ఇప్పటికే ఏడు గ్రామాల్లో ఈ ప్రక్రియ పూర్తి అయ్యిందని తెలిపారు.సమర్ధవంతంగా భూ సర్వే చేపడుతున్నామన్నారు. వీరితో పాటు వీఆర్వో గోపాల్ ఉన్నారు.

ప్రభుత్వ డిగ్రీకళాశాలలో డిగ్రీ అడ్మిషన్లపై ప్రచారం

ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల

విశాలాంధ్ర - పార్వతీపురం: స్థానిక ప్రభుత్వ ఎస్ వి డిగ్రీ కళాశాలలో బి. ఎస్సీ, బి ఏ, బి కాం డిగ్రీలలో మొదటి సంవత్సరం నూతన అడ్మిషన్ల కోసం తల్లిదండ్రులను కలిసి తమ కళాశాలలో జాయిన్ చేయాలని కోరుతూ ప్రచారాన్ని చేస్తున్నట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు తెలిపారు.బుదవారం సాయంత్రం ఇంటర్ పలితాలు వెలువడిన నేపథ్యంలో గురువారం పలు గ్రామాల్లో అధ్యాపకులు టీములుగా వెళ్లి అడ్మిషన్లపై ప్రచారాన్ని ప్రారంభించామన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ అదేశాలు మేరకు ప్రచారాన్ని చేస్తూ అడ్మిషన్లు పెద్ద ఎత్తున చేర్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.గురువారం పార్వతీపురం, గరుగుబిల్లి, కొమరాడ, జియ్యమ్మవలస, కురుపాం మండలాల్లో అధ్యాపకులు వెళ్ళి ప్రవేశాలు గూర్చి ప్రచారం చేసారని తెలిపారు. ఆయనతోపాటు డిగ్రీకళాశాల సీనియర్ అధ్యాపకులు శాంత కుమారి, రోజా తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: నగరంలోని రింగ్ రోడ్డు ప్రాంతంలో ఏర్పాటు చేసిన సూర్య ఆదిత్య ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి గురువారం సాయంత్రం ప్రారంభించారు. ప్రత్యేక ఆకర్షణలతో విదేశీ నిర్మాణాల ఆకృతులతో రూపొందించిన ఎగ్జిబిషన్ అందరినీ ఆకట్టుకుంటుంది. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి తదితరులు ఎగ్జిబిషన్ చుట్టూ కలియతిరిగి ఏర్పాటు చేసిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు బండారు ఆనందరావు, అల్లు చాణక్య మాట్లాడుతూ నగరంలో ప్రత్యేకతలతో సంతరించుకున్న సూర్య ఆదిత్య ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం కావడం ఆనందంగా ఉందన్నారు. ఎగ్జిబిషన్‌తో పాటు ప్రత్యేక ఆకృతలతో ఏర్పాటు చేసిన ప్రాంగణం ప్రజలను ఎంతగానో ఆకర్షిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండలి డైరెక్టర్ బంగారు నాయుడు, ఎగ్జిబిషన్ నిర్వాహకులు శ్రీనివాసరావు, సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ళు పంపిణీ

విశాలాంధ్ర - బెలగాం : ఎపి టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ ప్రకాశం జిల్లా పర్యటన ముగించుకుని నెల్లూరు జిల్లాలో అధికారిక పర్యటనలో భాగంగా గురువారం స్థానిక శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప రెడ్డితో కలిసి టీడీసీఓ గృహాల సముదాయాన్ని పరిశీలించారు. మునిసిపల్ శాఖా మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్, శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాపరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం 2,112 మంది లబ్ధిదారులకు ఇళ్ళు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. భారతదేశంలో ఒక్క రూపాయికే ఇళ్ళు ఇస్తూ ఉచితంగా గృహాన్ని రిజిస్ట్రేషన్ చేసి అందిస్తున్న ముఖ్యమంత్రి ఎవ్వరైనా ఉన్నారంటే అది కేవలం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని లబ్ధిదారులందరూ ఈ బృహత్తర పండుగకు హాజరవ్వాలని పిలుపునిచ్చారు. ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఇళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమములో చీఫ్ ఇంజనీర్ గోపాలకృష్ణ రెడ్డి, ఎస్ఈ జాన్, ఈఈ శాస్త్రి, ఇంజనీరింగ్ సిబ్బంది, కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

కమల షార్ట్‌ఫిల్మ్ విజయం సాధించాలి: కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర - శృంగవరపుకోట: కమల షార్ట్ ఫిల్మ్ విజయం సాధించాలని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఆకాంక్షించారు. శృంగవరపుకోట గ్రామంలోని లోకల్ టాలెంట్ యం.జె స్టూడియోస్ ఆధ్వర్యంలో రూపొందించిన కమల షార్ట్ ఫిల్మ్‌ని ఎస్.కోట గౌరీ కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై గురువారం విడుదల చేశారు. కాగా ఈ చిత్రంలో హీరోగా ఎస్.కోట పట్టణానికి చెందిన వాకాడ బాలు, హీరోయిన్ ఐశ్వర్య తదితరులు తారాగణం కాగా ఈ చిత్రానికి కొరియోగ్రాఫరుగా రాక్ స్టార్ రాజేష్, నిర్మాతగా కమల టీమ్, కథ సత్య, స్క్రీన్ ప్లే, దర్శకత్వం ఎస్.టి.ఆర్. మొదలగు వారు పనిచేశారు. కమల షార్ట్ ఫిల్మ్‌ని ప్రత్యేక తెరపై ప్రదర్శించారు. హీరో బాలు, హీరోయిన్ ఐశ్వర్య నటన అద్భుతంగా ఉందని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, పట్టణ గ్రామ పార్టీ అధ్యక్షులు కొనదం మల్లేశ్వరరావు, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పలరాజు (సాయిరాం), రాష్ట్ర అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, కొత్తవలస టీడీపీ సీనియర్ నాయకులు లాలం అర్జునరావు, విశాఖ టీడీపీ పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, రాష్ట్ర ఐటీడీపీ సెక్రటరీ చెక్కా కిరణ్ కుమార్, ఐటీడీపీ నియోజకవర్గ సెక్రటరీ అనకాపల్లి చెల్లయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు వాకాడ బాల ఈశ్వర్ భరత్ (బాలు), వార్డు మెంబర్ సరిపల్లి రామకృష్ణ, యలమంచిలి అక్కునాయుడు, గనివాడ బంగారు నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు పెదగాడ రాజు, బడిగంటి నాగ రవీంద్ర, రాజేంద్ర, మోపాడ చిన్నికృష్ణ, సిండికేట్ సుబ్బారావు, కరివేపాకు రాజు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు తమ్ముళ్ళ మధ్య ముదిరిన విభేదాలు...

ఒకపూట ఆలస్యంగా జరిగిన ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్

విశాలాంధ్ర - పార్వతీపురం: పార్వతీపురం శాసనసభ నియోజకవర్గంలోని టిడిపి తమ్ముళ్ళ మధ్య గతమహానాడు నుండి కొనసాగుతున్న అనిశ్చితి గురువారం నియోజక వర్గస్థాయిలో జరిగిన ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమంతో ఒక్కసారి ముదిరి బయటపడి ఒక వర్గం నాయకులు ట్రైనింగ్ కార్యక్రమాన్ని బహిష్కరణ చేశారు. వివరాలను పరిశీలిస్తే స్థానిక లయన్స్ క్లబ్ లో నియోజకవర్గ ఇంటిగ్రేటెడ్ శిక్షణకార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. దీనికి నియోజక వర్గంలో క్లస్టర్,యూనిట్, బూత్ లెవెల్ నాయకులతోపాటు గ్రామ కమిటీ అద్యక్షులు హాజరు కావాలి. వారితో పాటు పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు కూడా రావాల్సి ఉంది. గత కొంత కాలంగా నియోజక వర్గ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులకు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ కు, వారి అనుచరులకు కొంత గ్యాప్ ఉందని స్పష్టంగా కనిపిస్తుంది.కార్యక్రమాలను చేస్తున్నప్పటికీ ఏదోమమా అనేలా, ఎడ ముఖం, పెడముఖంతో చేస్తున్నారు. ఈదశలో గురువారం జరిగిన శిక్షణ కార్యక్రమానికి జగదీష్ , అతని అనుచరులు పార్వతీపురం పట్టణ,గ్రామీణ,సీతానగరం మండలపార్టీ అధ్యక్షులు, మరికొంతమంది కీలక నాయకులు వెళ్లక పోవడం చర్చనీయంశమైనది. దీంతో పరిశీలకులు గా (శిక్షణ ఇచ్చేందుకు)విచ్చేసిన సురేష్, సంపత్ కుమార్, శివరామకృష్ణలు రాష్ట్ర పార్టీ దృష్టికి తీసుకొని వెళ్లగా రెండోపూట శిక్షణను నిర్వహించాలని నిర్ణయించారు.. పట్టనానికి చెందిన బార్నాల సీతారాం, కౌన్సిలర్ నారాయణరావులు శిక్షణకు రావడంతో ఈశిక్షణకు హాజరుకాలేదని పట్టణ నాయకులు చెప్పారు. పార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ భువనేశ్వర్ లో ఉన్నందున ఆయన హాజరుకాలేదని, ఆయన లేనపుడు నియోజకవర్గ ఇంచార్జి సమావేశం నిర్వహించడంవల్ల హాజరు కాలేదని ఇతరనేతలు చెబుతున్నారు. ఏదిఏమైనా పార్వతీపురం నియోజకవర్గం టిడిపి పార్టీ విభేదాలపై పార్టీఅధిష్టానం దృష్టి సారించాలని నియోజకవర్గ నేతలు కోరుతున్నారు. నేతల మధ్య ఉన్న విభేదాలతో తాము నలిగి పోతున్నట్లు పార్టీ అభిమానులు,కార్యకర్తలు అంటున్నారు.

చంపావతిని కాపాడండి బాబోయ్...

నిర్లక్ష్యంగా "చెత్త" నిర్వహణ కేంద్రం

విశాలాంధ్ర - మెంటాడ: మెంటాడ గ్రామ పంచాయతీలో ప్రతిరోజూ సేకరించిన చెత్తను చంపావతి నదీ గర్భంలో పోస్తున్నారు. దీంతో చంపావతి నది నీళ్ల కలుషితంతో ప్రజల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యం నిర్లక్ష్యంగా మారి ఏ లక్ష్యంతో అయితే చెత్త నుండి సంపద సృష్టి తయారీ కేంద్రాలను నెలకొల్పిందో ఆ దిశగా ఒక అడుగు కూడా ముందుకు సాగడం లేదు. ప్రతినిత్యం గ్రామ పంచాయతీలో తడి పొడి చెత్తను సేకరిస్తున్న గ్రీన్ అంబాసిడర్లుకు సేకరించిన చెత్తను ఏమి చేయాలనే విషయంలో పంచాయతీ అధికారులు సరైన అవగాహన కల్పించకపోవడంతో గ్రామంలో సేకరించిన చెత్తనంతా చంపావతి నదిలో పోస్తున్నారు. దీంతో నది గర్భంలో చెత్త పేరుకుపోవడంతో పాటు నీరు కలుషితమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కలుషితమైన చంపావతి నదినీటినే పశువులకు వినియోగిస్తుండటం వల్ల పశువులు అనారోగ్యానికి గురి అవుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యమే పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణ లోపం కారణంగానే సేకరించిన చెత్తను అంతటిని నదీ గర్భంలో పోస్తున్నారు. గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం సాలివీధి రేవుని నిర్మించారు. గ్రామంలో సేకరించిన చెత్తను ఎస్ డబ్ల్యు పి సి కేంద్రానికి ఎదురుగా నది గర్భంలోను మెంటాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎదురుగా నివాస గృహాలకు ఆనుకొని చంపావతి నది గర్భంలోనే గ్రామంలో సేకరించిన చెత్తను పోస్తుండడంతో పరిసర గృహాలకు చెందిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిని పంచాయతీ అధికారులు నివారించకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని పలువురు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు

ఆర్కె జూనియర్ కాలేజ్ విద్యార్థుల ప్రతిభ

BODABALLA MAMATHA
I YEAR BIPC

POTNURU GREESHMA
I YEAR BIPC

KALYANPU GOWTHAM
I YEAR MPC

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో పట్టణంలో ఉన్న ఆర్ కె జూనియర్ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారని కళాశాల కరస్పాండెంట్ కోలా సంతోష్, డైరెక్టర్ అంజ నా తెలిపారు ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో ఎంపీసీ విభాగంలో వెంకట సతీష్ 984/1000, సాయి ప్రసాద్ 981/1000, బైపీసీ విభాగంలో బి పావని 970/1000 జి మొలిష 970/1000 దాసరి ఉమాదేవి 957/1000 సాధించారని అదేవిధంగా ప్రథమ సంవత్సరం విషయానికొస్తే 458/470, గౌతమ్ 438/470, పి గ్రీష్మ 421/440, బి మమత 406/440 సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చారని తెలిపారు. నిరంతరం ఉన్నత ఫలితాలను విద్యార్థులు అందించేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలియజేశారు ప్రధానుపాధ్యాయులకు, అధ్యాపకులకు, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు

వినీల-968 మార్కులను సాధించారు. బైపిసిలో ఓలేటి నవ్యశ్రీ-980, అశ్రుత ప్రియ-979, వాణి-977, బాబి-968, వేణి-956, దీపిక-956, సంజన ప్రియా-955 మార్కులను సాధించారు. మొదటి సంవత్సరం ఇంటర్ లో ఎంపిసి గ్రూపులో కె. సుహార్షిని-463, పి.అనురాధ-458, కె. దర్శిని-456, బి. తరుణ్ శివ సుబ్రహ్మణ్యం-456, ఆర్. అఖిల-450 మార్కులు సాధించగా బైపిసిలో డి. గౌతమి-423, పి.జయశ్రీ 422, జి. నీలిమ 421 మార్కులు సాధించారని కళాశాల చీఫ్ మెంటర్ పెంట అప్పారావు తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించినందుకు విద్యార్థులను వారితో పాటు అధ్యాపకులను, విద్యార్థుల తల్లిదండ్రులను కళాశాల చీఫ్ మెంటర్ పెంట అప్పారావు, ప్రిన్సిపల్ ఎస్ఎల్ నాయుడు అభినందించారు.

జి. అనూష 1000 మార్కులకు గాను 924 మార్కులు సాధించింది. సెకండ్ ఎంపీసీలో ఆర్.సౌజన్య 849 మార్కులు, సెకండ్ సీఈసీ లో ఎన్ వెంకటరమణ, పి దివ్యకి 638 మార్కులు, సెకండ్ హెచ్ ఈ సి లో ఎం.పావనికి 792 మార్కులు రావడం జరిగింది. వీరిని కళాశాల సిబ్బంది అభినందించారు. మే 24వ తేదీ నుండి సప్లమెంటరీ పరీక్షలు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ వి.శంకరరావు తెలియజేశారు.

అద్భుతంగా రాణించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

బెలగాం : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షా ఫలితాలలో పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గొప్పగా రాణించారు. 58శాతం విద్యార్థులు పరీక్షలలో ఉత్తీర్ణులై ఉత్తమ ఫలితాలను సాధించారని, గత సంవత్సరం ఫలితాలతో పోల్చితే 41శాతం రిజల్ట్ ఈ సంవత్సరం పెరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రాజు తెలిపారు.. గత సంవత్సరం ద్వితీయ సంవత్సరం విద్యార్థులలో మొత్తం గాను 17శాతం ఫలితం రాగా అధ్యాపకుల కృషి విద్యార్థులను తీర్చిదిద్దడంలో అధ్యాపకుల శక్తి వంచన లేని శ్రమ అధ్యాపకులు బోధించిన విషయాలకు చక్కగా స్పందించి విద్యను అభ్యసించిన విద్యార్థుల శ్రమ ఫలితంగా ఏకంగా 41శాతం పెరుగుదల ఈ సంవత్సరం రావడం చాలా ఆనందదాయకమని అన్నారు. అత్యధికంగా 1000కి గాను 944 మార్కులతో బేత శివరాజ్ ఫిషరీస్ గ్రూప్ కు చెందిన విద్యార్థి మొదటి స్థానంలో నిలవగా ఇతర క్లాస్ లలో తమ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారన్నారు. రెండవ సంవత్సరం ఇంటర్ జనరల్ కోర్సు హెచ్ఈసిలో తాడంగి గణేష్-939, బైపిసిలో పక్కి సాన్యశ్రీ-934, ఎంపిసిలో ఈ. తరుణ్-880 మార్కులు సాధించారని, రెండవ సంవత్సరం ఓకేషనల్ కోర్సు ఫిషరీస్ లో బేతా శివరాజ్-944, ఎం.పి.హెచ్.డబ్ల్యూలో ఎం. స్వప్న-914, ఎంఎటి లో ఎం. తారక రాముడు-934 మార్కులు సాధించినట్లు తెలిపారు.

ఎంపీసీలో వాసవి కాలేజీకి జిల్లా ఫస్ట్

పార్వతీపురం టౌన్: ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో వాసవి జూనియర్ కళాశాల విద్యార్థి గెంబలి జగదీశ్వరరావు 464/470 మార్కులు సాధించి పార్వతీపురం మన్యం జిల్లా ఫస్ట్‌గా నిలిచినట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ పివికె మణికుమార్ తెలిపారు. అత్యధిక మార్పులు సాధించిన జగదీశ్వరరావును తల్లిదండ్రులు, కళాశాల యాజమాన్యం సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం పట్టణ పరిసర ప్రాంతాలలో పేద విద్యార్థులకు ప్రైవేట్ విద్యను అందించేందుకు వాసవి విద్యాసంస్థలు స్థాపించడం జరిగిందన్నారు ఈ కోణంలో ఆది నుండి హవా కొనసాగిస్తూ ప్రస్తుతం ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో జిల్లా ఫస్టు కైవసం చేసుకోవడం జరిగిందన్నారు ఈ సందర్భంగా అధ్యాపకులను విద్యార్థులను ఆయన అభినందించారు.

మండల టాపర్‌గా సోంపురం విద్యార్థిని

వేపాడ: ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 987 మార్కులు సాధించి మండల టాపరుగా సోంపురం గ్రామానికి చెందిన విద్యార్థిని ఐతిరెడ్డి అనూష నిలిచింది. మండలంలోని సోంపురం గ్రామానికి చెందిన ఐతిరెడ్డి సూరిబాబు వరలక్ష్మిల ప్రథమ పుత్రిక అనూష శృంగవరపుకోట వివేకానంద కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుకుంది. ఇంటర్ పరీక్షలలో ప్రతిభ కనబరిచి మండల టాపర్గా నిలిచి అందరి మన్ననలు అందుకుంటుంది. అనూష ఉత్తమ ఫలితాలు సాధించడంపై ఇటు గ్రామస్తులు,కుటుంబ సభ్యులు, అటు కళాశాల యాజమాన్యం, అభినందనలు తెలియజేస్తూ విద్యార్థిని కొనియాడుతున్నారు.

అలాగే వేపాడ శివారు బక్కు నాయుడు పేటలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో చదువుతున్న ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఆర్. అనూష ఎంపీసీ (968) మార్కులతో కళాశాలలో టాపర్గా నిలిచిందని పాఠశాల ప్రిన్సిపల్ యు. ఉషారాణి తెలిపారు. అలాగే కళాశాలలో ద్వితీయ ఇంటర్లో బి. హైమ ఎంపీసీ (961) మార్కులు సాధించగా బైపిసి గ్రూపులో ఎస్. రమాదేవి (958) మార్కులతో ప్రథమ స్థానం సాధించిగా ఎస్. స్వాతి (946) మార్కులతో ద్వితీయ స్థానం సాధించింది అన్నారు. అలాగే కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో వై. హరిప్రియ(393) మార్కులతో ప్రథమ స్థానం సాధించిగా బైపీసీలో టీ. శైలజ (401) మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. అలాగే 2022 - 23 విద్యా సంవత్సరంనకు గాను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల నుండి ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థినిలు 72 మంది పరీక్షకు హాజరవగా 29 మంది ఉత్తీర్ణత సాధించగా 43 విద్యార్థులలో పరీక్ష తప్పడం జరిగిందని, అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలు75 మంది పరీక్షకు హాజరవ్వగా 38 మంది విద్యార్థులు పాసయ్యారని,37 మంది విద్యార్థినిలు పరీక్ష తప్పడం జరిగిందని ప్రిన్సిపాల్ యు ఉషారాణి తెలిపారు.

భాస్కర్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

భాస్కర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో అత్యున్నత ప్రతిభను కనబరిచారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్ లో జె. జగన్ మోహన్ ఎంపిసిలో 980, సిహెచ్. మీనాక్షి ఎంపిసిలో 980, వి. రేష్మ ఎంపిసిలో 979, కె. వరలక్ష్మి బైపిసిలో 932 మార్కులు సాధించినట్లు కళాశాల కరెస్పాండంట్ చుక్క భాస్కరరావు, ప్రిన్సిపాల్ హరి తెలిపారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో గొట్టాపు సురేష్ హెచ్.పి.సిలో 462, బైపిసిలో కె. మౌనిక 398సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపకులను అభినందించారు.

వేదాంత జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం....

బెలగాం : స్థానిక చర్చి వీధిలో గల వేదాంత జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. రెండవ సంవత్సరం ఎంపిసిలో జి. విజయ గౌరీ-985 మార్కులు సాధించి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. టి. సుజిత్ కుమార్-980, బి.సాహిని-979, టి. కావ్య-976, అమృత వర్షిని-973,

విద్యార్థులకు ప్రిన్సిపల్ అభిందనలు

తెర్లాం/బాడంగి: బాడంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలలో ద్వితీయ సంవత్సరం 137 మందికి గాను 49 మంది పాసయ్యారు. 36% రిజల్టు వచ్చింది. ప్రథమ సంవత్సరం పరీక్షలలో 103 మందికి గాను 17 మంది పాసయ్యారు. 17 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది. ఇందులో కళాశాలలో ప్రథమ స్థానము సెకండ్ బైపీసీకి చెందిన

మెరిసిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు.

వేపాడ : 2022 - 23 విద్యా సంవత్సరానికి గాను మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడు పేటలో గల ఆదర్శ పాఠశాలకు చెందిన ప్రథమ, ద్వితీయ ఇంటర్ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించి మెరిసినట్లు పాఠశాల ప్రిన్సిపల్ రావాడ ఈశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో యు. శ్రావణి (438) మార్కులు రాగా బైపీసీలో జి. అనూష కు (400) మార్కులు రాగా సీఈసీలో జి. శ్యామల(341) మార్కులు సాధించగా, ద్వితీయ ఇంటర్లో ఎంపీసీ ఎల్. వెంకటలక్ష్మి (959) మార్కులతో నిలవగా, బైపీసీలో కె. ఎర్నుకుమారి కి (927) మార్కులు రాగా సీఈసీలో ఐ.చైతన్య(897) మార్కులు సాధించగా, ఎం ఇ సి లో ఏ. దివ్య(801) మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరం 39 శాతం, ఇంటర్ ద్వితీయ సంవత్సరం 58 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ ఈశ్వరరావు తెలిపారు. వీరిని పాఠశాల సిబ్బంది అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో అమరావతి విజయ కేతనం

జామి: వెలువడిన ఇంటర్ పరీక్షా ఫలితాలలో మండలంలోని అలమండలో ఉన్న అమరావతి జూనియర్ డిగ్రీ కళాశాల విజయకేతనం ఎగురవేసింది. ఫలితాల్లో ప్రతీ ఏడాది మాదిరిగా ఈఏడాది సైతం తన సత్తాను చాటుకుంది. మండల స్థాయిలో ప్రథమంగా నిలిచి తామే నెంబర్ వన్‌గా నిలిచింది. కళాశాలకు చెందిన వేంద్రపు హేమ(ఎంపిసి)984 మార్కులు సాదించగా, జి. గౌతమి 975 మార్కులు,జి. లీలా భవానీ 974 సాదించారు. ఇక బైపీసీలో ఎం. హేమలత 960, ఎం.జోష్న 940, ఆశా 938 మార్కులు సాదించారు. వీరిని కళాశాల డైరక్టర్ పి. భాస్కరరావు, ప్రిన్సిపాల్ఎం.జగదీష్‌లు స్వీట్లు తినిపించి అభినందించారు. ఈఏడాది అమరావతి కళాశాలలో ఇంటర్ మొదటి ఏడాది 82శాతం, ద్వితీయ ఏడాది ఫలితాలలో 85శాతం సాదించడం జరిగింది.

శ్రీబాలాజీ విద్యాసంస్థల విజయదుందుబి

జామి: ఇంటర్‌ఫలితాల్లో మండలంలోని భీమసింగి శ్రీబాలాజీ విద్యాసంస్థలు విజయదుందుబిని మోగించాయి. అత్యధిక శాతం ఫలితాలను నమోదు చేసుకోవడమేకాకుండా జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని కూడా కైవసం చేసుకుంది. కళావాలకు చెందిన సింహాద్రి జ్యోత్స్న అనే విద్యార్థిని989/1000 మార్కులను సాదించి తమ ప్రతిభన చాటారు. ఈ ఘనత సాదించిన జ్యోత్స్న మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన వారు. ఇంతటి ప్రతిభ సాదించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ కొత్తలి సూర్యారావు ప్రత్యేకంగా అభినందించారు.

నాడు-నేడు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర - పార్వతీపురం: జిల్లాలో నాడు నేడు పనులను త్వరితగతిన పూర్తిచేయుటకు అవసరమైన నాలుగువేల మెట్రిక్ టన్నుల సిమెంటును వెంటనే విడుదల చేయాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విద్య, వైద్య, శిశు సంక్షేమ శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఎనీమియా నివారించుటకు గర్భిణీలు, బాలికల నమోదు, ఫ్యామిలీ డాక్టరు, కోవిడ్, వై.ఎస్.ఆర్. కంటి వెలుగు, వైద్య ఆరోగ్య, శిశుసంక్షేమ శాఖలో పోస్టుల భర్తీ, నాడు-నేడుపనులు, పదవతరగతి, ఇంటర్మీడియట్ ఫెయిలైన విద్యార్థులను పరీక్షలకు సమాయత్తంచేయడం, బడిమాని వేసిన విద్యార్థులు, జగనన్న విద్యాకానుక, మ్యుటేషన్లు, స్పందన మొదలగు అంశాలపై జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లాకలెక్టరు నిశాంత్ కుమార్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహిస్తూ పాఠశాలలలో మైనరురిపేర్లు వెంటనే చేయించాలని, పాఠశాలలకు అవసరమైన వస్తువులు కొనుగోలు చెయాలని జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త సి. విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు, ఇంచార్జి జిల్లా విద్యాశాఖాధికారి పి. వెంకటేశ్వరరావు, ఐ.సి.డి.ఎస్. ప్రోజెక్టు అధికారిణి కె.విజయగౌరి తదితరులు పాల్గొన్నారు.